ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

మహబూబాబాద్

గురువారం 31, ఆగస్టు 2017



← బ్లూలైన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రణిత్‌తేజ్

ప్రణిత్‌తేజ్‌కు కొలాజన్ శస్త్రచికిత్స

- వైద్యం ఖర్చు రూ.80వేలు భరించిన రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ
- ఆస్పత్రిలోనే పర్యవేక్షిస్తున్న జిల్లా శిశు సంక్షేమాధికారి లెనినా
- రాష్ట్ర డైరెక్టర్‌కు మూడో రోజూ నివేదిక

8

సీపీఎస్‌పై.. రణం



ఏళ్లుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు పోరును ఉధృతం చేశారు. తాడో పేడో తేల్చుకుందామన్న ధోరణితో ఉద్యోగ సంఘాలు ముందుకు కదులుతున్నాయి. ఉద్యమంలో భాగంగానే సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని నిర్ణయించుకుని ముందస్తుగా సెలవు పత్రాలను కార్యాలయాల్లో అందజేస్తున్నారు. జిల్లాలో 6080 మంది ఉద్యోగులుండగా సీపీఎస్ పరిధిలోకి 2013 మంది ఉద్యోగులు వస్తున్నారు. వీరంతా సెలవు పెడుతుండటంతో 1న కార్యాలయాలు నడిచేదెలా..?అన్న ప్రశ్న తలెత్తుతోంది.

\- మహబూబాబాద్ ఎడ్యుకేషన్/కేసముద్రం



కురవి మోదుగులగూడెం హైస్కూల్లో హెచ్ఎంకు రెండు రోజుల క్రితమే సామూహిక సెలవుపత్రం అందజేస్తున్న సీపీఎస్ ఉపాధ్యాయులు

రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల సామూహిక సెలవులు

నిలిచిపోనున్న పాఠశాల, కార్యాలయాల సేవలు

పాత పెన్షన్ స్కీంను అమల్లోకి తేవాలని డిమాండ్

రేపు పెన్షన్ విద్రోహ దినంగా పాటింపు

జిల్లాలో 2013 మంది ఉద్యోగులు

వివరాలు : 2లో..



గుడుంబా వృత్తి మానేసిన మహిళలకు పునరావాసం కింద గొర్రెలను అందజేస్తున్న ఎక్సైజ్ అధికారులు (ఫైల్)

గుడుంబాకు గుడ్ బై..

- తయారీ, విక్రయదారుల్లో మార్పు
- పునరావాస కల్పనలో ఎక్సైజ్ అధికారుల పనితీరు భేష్..
- 193 కుటుంబాల్లో వెల్లివిరిస్తున్న ఆనందం

20

చేదెక్కిన తెల్ల బెల్లం..

- పెరుగుతున్న ధరలు మార్కెట్‌లో కొరత
- కిలో రూ.110కి విక్రయం
- గుడుంబా తయారీ నెపంతో పోలీసుల ఆంక్షలు
- పండుగ వేళ తీపిరుచులు కరువు

3





సమీక్షకు హాజరైన ఐదు జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు



మాట్లాడుతున్న కడియం,



కలెక్టర్ ప్రీతిమీనా

గడువులోగా 'మిషన్ భగీరథ' పనులు

- జనవరి 1 నుంచి ప్రతీ ఆవాసానికి తాగునీరు అందించాలి
- మహబూబాబాద్ సెగ్మెంట్‌కు రీ షెడ్యూల్ ఇవ్వాలి
- వరంగల్ అర్బన్‌లో నత్తనడకన పనులు
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అలసత్వం వహిస్తే నష్ట పోయేది మనమే
- రేపటి నుంచి రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలి
- 10లోపు చెరువుల్లో చేప పిల్లలను వదలాలి
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- ఐదు జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష

వివరాలు : 11లో..

సీపీఎస్‌పై రణం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్/కేసముద్రం :

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత వారి భద్రతకు, భరోసాకు విఘాతంగా ఉన్న సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఆందోళన బాటపట్టారు. గతంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద గత సంవత్సరం నవంబర్‌లో ఆందోళనలు చేపట్టారు. 1 సెప్టెంబర్, 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానమైన సీపీఎస్ వర్తిస్తోంది. ఈ విధానాన్ని రద్దు చేయాలని ఆనాటి నుంచే ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ అప్పట్లో వారి సంఖ్య తక్కువగా ఉండడంతో ఈ సమస్యను ప్రభుత్వం పట్టించుకోలేదు. 2004, సెప్టెంబర్ తర్వాత భారీ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీకాగా అటెండర్ నుంచి డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు అందరూ సీపీఎస్ పరిధిలోకి వస్తున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు టీటీజేఏసీ, టీఎన్‌జీవో, టీజీవో, టీఈజేఏసీలుగా ఏర్పడి ప్రణాళికబద్ధంగా దశల వారీ ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఇందులో ఉపాధ్యాయ, హెచ్‌ఎం, మెడికల్, డ్రైవర్స్, 4వ తరగతి ఉద్యోగులు, నీటి పారుదల, పంచాయతీరాజ్, మునిసిపల్ ఉద్యోగుల సంఘాలు వేర్వేరు జేఏసీలుగా ఏర్పడి పోరాటానికి దిగారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఆయా ఉద్యోగులంతా సామూహిక సెలవులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇప్పటికే వివిధ కార్యాలయాల్లో సెలవు పత్రాలను సైతం ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమర్పించడం గమనార్హం. జిల్లాలో 6080 మంది ఉద్యోగులుండగా సీపీఎస్ పరిధిలోకి 2013 మంది ఉద్యోగులు వస్తున్నారు. వీరంతా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో ఉండనుండడంతో సీపీఎస్ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో పాతపెన్షన్, సీపీఎస్ విధానంలో ఉన్న ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి.

పాతపెన్షన్ విధానంలో ఇలా..

2004 కంటే ముందు ఉన్న పెన్షన్ విధానంలో ఉద్యోగ విరమణ రోజున తీసుకునే వేతనాన్ని పరిగణలోకి తీసుకుని జీవితాంతం పెన్షన్ చెల్లిస్తారు. పెన్షన్‌దారుడు మరణిస్తే అతడిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు పెన్షన్ చెల్లించే అవకాశం ఉంది. ఉద్యోగి పదవీవిరమణ నాటికి గరిష్టంగా రూ.12లక్షల వరకు గ్రాట్యుటీ చెల్లిస్తారు. సీపీఎస్ విధానంలో గ్రాట్యుటీ పద్ధతి లేదు. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగులకు గృహనిర్మాణం, వైద్యఖర్చులు, పిల్లల చదువుకు పీఎఫ్ ఖాతా నుంచి మూడింట రెండొంతులు తీసుకునే వీలుండేది. అయితే ఈ విధానంతో ప్రభుత్వానికి ఆర్థికంగా భారమని భావించిన కేంద్రం సాధారణ పెన్షన్‌కు స్వస్తి పలికి 2004, సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్‌ను విధానాన్ని అమలు చేస్తోంది.

సీపీఎస్ విధానం ఇలా..

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానంలో ఉద్యోగి సర్వీస్‌లో చేరగానే ఒక పర్మినెంట్ అకౌంట్ నెంబర్ (పాన్) కేటాయిస్తారు. ఉద్యోగి జీతం నుంచి ప్రతినెల పదిశాతం కోత విధించి మళ్లీ అంతే మొత్తాన్ని ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చి ఏడాది చివరలో ఉద్యోగుల సీపీఎస్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఇలా జమ అయిన మొత్తం సొమ్ములో 60శాతం ఉద్యోగ పదవీవిరమణ అనంతరం చెల్లిస్తారు. మిగిలిన 40శాతం ఎల్ఐసీ లాంటి బీమా కంపెనీల్లో, ఇతర కార్పోరేట్ సంస్థల్లో మ్యూచ్యువల్ ఫండ్‌లలో జమ చేసి వాటిపై వచ్చే వడ్డీని పెన్షన్‌గా ఉద్యోగికి 70 ఏళ్లు వచ్చేంత వరకు (12 సంవత్సరాల పాటు) అందిస్తారు. ఆ తర్వాత 40శాతం డబ్బును ఉద్యోగికి అందజేసి పెన్షన్‌ను పూర్తిగా నిలిపివేస్తారు. ఒకవేళ పెన్షన్‌దారుడు 70 ఏళ్లలోపు మృతి చెందితే అతడిపై ఆధారపడిన భార్య, పిల్లలకు ఎలాంటి పెన్షన్‌ను ఇవ్వరు. ఈ సంస్థలు షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి లాభనష్టాలకు అనుగునంగా ఉద్యోగ విరమణ అనంతరం వాటిని పెన్షన్‌ల రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తాయి. ఈ ఖాతా నిర్వహణ ముంబాయి కేంద్రంగా పనిచేసే ఒక సంస్థ నిర్వహిస్తోంది. అందువల్ల ఉద్యోగులు తమ సీపీఎస్‌కు సంబంధించిన ఎలాంటి సమస్య వచ్చినా ముంబాయి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాకుండా తమ వేతనంలో కోత విధించే 10శాతం డబ్బులు తమ సీపీఎస్ ఖాతాల్లో జమ అవుతున్నాయా లేదా అనే విషయంలో ఎలాంటి సమాచారం అందడంలేదు. పైగా షేర్ మార్కెట్లో పెట్టుబడుల రాబడులు నిలకడగా లేని కారణంతోపాటు పదవీవిరమణ అనంతరం భద్రత, బరోసా లేని సీపీఎస్ విధానాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

సీపీఎస్‌లో శ్రమ దోపిడీ...

ఈసం సురేందర్‌రావు కొత్తగూడ

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి



సీపీఎస్ విధానంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు శ్రమదోపిడీకి గురవుతున్నారు. 30 ఏళ్ల సేవలందించినా కేవలం 12 సంవత్సరాలు అరకొర పెన్షన్ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది. గ్రాట్యుటీగా మొత్తం డబ్బులు ఇవ్వకుండా 40శాతం ఆపుకోవడం సరికాదు. అసంబద్ధంగా ఉన్న సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి.

భరోసా లేకుండా పోతోంది...

కక్కెర్ల రవీందర్, సీపీఎస్ టీచర్,

లాలుతండా పీఎస్, ఇనుగుర్తి



పదవీ విరమణ అనంతరం ఎలాంటి ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఎలాంటి బరోసా, ఆర్థికపరమైన భద్రత లేకుండా పోతోంది. 40శాతం నిల్వ ఉన్న ఉద్యోగి డబ్బులపై వచ్చే వడ్డీనే పెన్షన్ రూపంలో ఇస్తున్నారు. పెన్షన్‌దారునిపై ఆధారపడిన వారికి ఎలాంటి పెన్షన్ ఇవ్వకపోవడం దారుణం. వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

కన్నీరే మిగిలింది

సుతారి అనిత, మృతి చెందిన ఉపాధ్యాయుడి భార్య

నా భర్త సుతారి కుమారస్వామి 2006 డీఎస్సీలో ఉద్యోగం సాధించాడు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో చేరి పెద్ద నాగారం జడ్పీహెచ్‌ఎస్‌లో విధులు నిర్వహించేవాడు. ఇటీవల 12ఆగస్టు 2017న మృతి చెందాడు. ప్రస్తుతమున్న సీపీఎస్ విధానం వల్ల తమ కుటుంబానికి ఏవిధమైన ఆధారం లేకుండా పోయింది. కుటుంబం ఎలా గడుస్తుందో తెలియని పరిస్థితి. ఈ పద్ధతిలో ఉద్యోగుల కుటుంబాలకు భద్రత, భవిష్యత్ రెండు లేవు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. తద్వారా తమ కుటుంబానికి మేలు జరిగేలా ప్రభుత్వం కృషి చేయాలి.

జనాల నడుమ జీవశ్చవంలా..

● మృత్యువుతో పోరాడున్న భారతి ● అనాథను ఆదరించేవారేరి.. ?



మూడుతండాలో మృత్యువుతో పోరాడుతున్న జర్పుల భారతి

గార్ల: గార్ల మండలం మర్రిగూడెం పంచాయతీ మూడుతండాలో అనాథ మహిళ జర్పుల భారతి అనారోగ్యంతో మృత్యువుతో పోరాడుతోంది. జనావాసాల నడుమ ఓ అనాథ మహిళ రెండు నెలలుగా అన్నపానీయాలు ముట్టక మృత్యువుతో పోరాడుతోంది. అయినా పట్టించుకునే వారు లేక పాడుబడిన ఇంట్లో జీవశ్చవంలా పడి ఉంది. చూసిన ప్రతి వారు సానుభూతి వ్యక్తం చేయడం తప్ప కనీసం ఆస్పత్రికి తరలించే వారు లేకపోవడంతో ఆ మహిళ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. మండలంలోని మూడు తండాకు చెందిన జర్పుల భారతికి భర్త ఇద్దరు సంతానం. భర్తతో పాటు ఇద్దరు సంతానం మృతి చెందారు. దీంతో భారతి ఒంటరిగానే జీవిస్తోంది. తనకంటూ ఎవరూ లేక అనాథగా బతుకుతోంది. రెండు నెలలుగా భారతి అనారోగ్యం పాలుకాగా కనీసం ఆస్పత్రిలో చేర్పించే వారు లేక పాడుబడిన ఇంట్లో కఠిక నేలపై పడిఉంది. అంతుచిక్కని జబ్బుతో చిక్కి శల్యమైంది. ఊరికి చివర ఇల్లు కావడంతో అటుగా వెళ్లేవారు సైతం లేక రెండు నెలలుగా శిథిలమైన చీకటి ఇంట్లో తిండి లేక పడి ఉంది. దీంతో భారతి ఆరోగ్యం పూర్తిగా క్షీణించి అస్థిపంజరంలా మారింది. నోట మాట కూడ రావడంలేదు. కనీసం గ్రామాల్లో తిరిగే ఏఎన్‌ఎంలు సైతం పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి జర్పుల భారతిని ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అంతర్జాతీయ స్థాయి కబడ్డీకి కళ్యాణ్



కేసముద్రం : స్టూడెంట్ ఒలంపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చేనెలలో నేపాల్‌లో జరిగే 4వ అంతర్జాతీయ అండర్ 19 కబడ్డీ క్రీడలకు మండలంలోని బేరువాడకు చెందిన వజ్జ కల్యాణ్ ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి భరత్ తెలిపారు. ఈనెల 20 నుంచి 27 వరకు మహారాష్ట్ర ఔరంగబాద్‌లో జరిగిన జాతీయస్థాయిలో పాల్గొని ప్రథమస్థానం పొంది బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. అంతర్జాతీయస్థాయికి ఎంపికకావడంపట్ల బేరువాడ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మానుకోట రైల్వేస్టేషన్‌లో అధికారుల తనిఖీలు

- అధికారుల పనితీరుపై సీసీఈ ఆగ్రహం
- పలు సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక



మహబూబాబాద్ రైల్వేస్టేషన్ అపరిశుభ్రతపై అధికారులను వివరాలు అడుగుతున్న సీసీఈ గోపిసింగ్

మహబూబాబాద్ క్రైం : మానుకోట రైల్వేస్టేషన్‌లో చీఫ్ కమ్యూనికేషన్ ఇంజనీర్ (సీసీఈ) గోపిసింగ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్(టీఐ), ఎస్ఎస్ఈ, టెలికం జేఈల బృందం తనిఖీలు చేపట్టారు. మూడు నెలలకు ఒకసారి తనిఖీల్లో భాగంగా బుధవారం మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ప్లాట్‌ఫాంపైన, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం ఉండటంతో సిబ్బంది, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి సదరు పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. అనంతరం రైల్వేస్టేషన్‌లో ఉన్న పుట్‌ఓవర్ బ్రిడ్జిని, స్టేషన్‌లోని రైల్వేరూట్ సిగ్నల్ వ్యవస్థను, రైల్వే ట్రాక్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు చెప్పారు. స్టేషన్‌లో నెలకొన్న సమస్యలను ఆయా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనిఖీల్లో కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌కుమార్, ఎస్ఎస్ఈ దాము నాయక్, టెలికం జేఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివాదాస్పద పశువులకు వైద్యపరీక్షలు

- గోవధ నిషేధ కేసునమోదు
- ఎద్దులను చేర్చుకునేందుకు గోశాలల నిరాకరణ



కురవి పోలీస్‌స్టేషన్‌లో పశువులకు వైద్యపరీక్షలు చేయిస్తున్న ఎస్సై

కురవి: కురవి లచ్చిరాంతండాలో అమ్మకానికి ఉంచిన వివాదాస్పద పశువులను మంగళవారం అర్ధరాత్రి కురవి ఎస్సై అశోక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పశువులను వధశాలకు తరలిస్తున్నారని బీజేపీ నాయకులు మంగళవారం రాత్రి కురవి పోలీస్ స్టేషన్‌లో కేసుపెట్టిన విషయం తెలసిందే. బుధవారం ఉదయం పశువులకు పశువైద్యాధికారి రాంచంద్రునాయక్‌తో వైద్యపరీక్షలు చేయించారు. ఈ విషయమై ఎస్సై మాట్లాడుతూ గోవధ నిషేధచట్టం ప్రకారం పశువుల యజమానులు జినుక రమేష్, బోడ మోహన్‌లపై సెక్షన్ 6ఆర్/రెడ్‌విత్ డబ్ల్యు కేసును నమోదు చేసినట్లు వివరించారు. లచ్చిరాంతండాలో దొరికిన 53ఎద్దులను పోలీసులు గోశాలకు తరలించగా, తాము ఆవులను తప్ప ఎద్దులను గోశాలలో ఉంచుకోమని నిర్వాహకులు స్పష్టం చేశారు. దీంతో పోలీసులు పశువులను పోలీస్‌స్టేషన్ వెనుక ఖాళీస్థలంలో ఉంచారు. ప్రస్తుతానికి పశువులకు మేత, నీరు అందించే బాధ్యతలను సంబంధిత వ్యాపారులకే అప్పగించారు.

చేదెక్కిన తెల్ల బెల్లం..


తెల్ల బెల్లం (ఫైల్)

- పెరుగుతున్న ధరలు.. మార్కెట్‌లో కొరత
- గుడుంబా తయారీ నెపంతో ఆంక్షలు
- పండుగ వేళ తీపిరుచులు కరువు
- కిలో బెల్లం రూ.110కి విక్రయం

దంతాలపల్లి : శ్రావణ మాసం నుంచి పండగలు, శుభ ముహూర్తాలకు పెట్టింది పేరు. ఈ మాసాంతం ప్రజలు ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ ముక్కోటి దేవుళ్లకు మొక్కులు చెల్లిస్తుంటారు. ఇదే సమయంలో పంచభక్ష పరమాన్నాలతో ఇష్టదైవాలకు నైవేద్యాలు పెడుతుంటారు. బెల్లం రుచులు లేని పండగలను ఊహించడం కష్టమే. జిల్లాలో గుడుంబా తయారీ కారణంతో తెల్లబెల్లం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెల్లబెల్లం విక్రయాలపై ఆంక్షలు విధించారు. గతంలో నల్ల బెల్లంతో లీటర్ల కొద్ది నాటుసారా తయారు చేసి డబ్బు సంపాదనకు అలవాటు పడిన తయారీ దారులు ప్రస్తుతం తెల్లబెల్లాన్ని వాడుతున్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నల్ల బెల్లం, పటికలపై పూర్తి ఆంక్షలు విధించింది. తక్కువ మొత్తంలో తెల్లబెల్లాన్ని విక్రయించాలని, కొనుగోలు దారుల వివరాలు సేకరించాలని ట్రేడర్లు, హోల్‌సేల్ వ్యాపారులను ఎక్సైజ్ అధికారులు ఆదేశించారు. ఈక్రమంలో అవసరాలకు ప్రజలు దుకాణాలకు వెళ్లడంతో కిరాణా షాపు వారు లేదని చెప్పడంతో ప్రజలు అసంతృప్తికి లోనవుతున్నారు.

వరుస పండుగల నేపథ్యంలో..

ఈనెలలో శ్రీకృష్ణ జన్మాష్టమి, వినాయక చవితి పండుగలు వచ్చాయి. ఈపర్వదినాల్లో పాయసం, ఉండ్రాళ్ల భక్షాలు, బూరెలు వంటి తీపి రుచులు చేయడం ఆనవాయితీ. బెల్లం లభించకపోవడంతో చెక్కరతోనే సరిపెడుతున్నామని గృహిణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వ్యాపారుల బేజారు..

జిల్లాలో ప్రతి నెలా వందల కిలోల బెల్లం అవసరం ఉంటుందని అంచనా. ప్రస్తుతం కిలో బెల్లంను రూ.90 నుంచి 110 వరకు విక్రయిస్తున్నారు. తమ వద్ద కొద్ది పాటి ఉన్న బెల్లంపై కూడా ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో చిరువ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు చిటికి మాటికి తనిఖీల పేరుతో దుకాణాల్లో ఉన్న కిలో, అరకిలో బెల్లంను తీసుకెళ్తున్నారని వాపోతున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే ఆంక్షలు..

ప్రభుత్వ ఆదేశాల మేరకే తెల్లబెల్లంపై ఆంక్షలున్నాయి. ట్రేడ్ లైసెన్స్ ఉన్న వ్యాపారులు తెల్ల బెల్లాన్ని వినియోగదారులకు విక్రయించవచ్చు. ప్రభుత్వ అనుమతితో తెల్లబెల్లం విక్రయించే వ్యాపారులు కొనుగోలు దారుల గుర్తింపు కార్డులు స్వీకరించడంతో పాటు రిజిష్టర్‌లో వారి వివరాలను నమోదు చేయాలి. సారా రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలని ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కోరుతున్నారు.

తెల్లబెల్లంపై ఆంక్షలు ఎత్తివేయాలి

భూక్య సంగీత గృహిణి, పడమటిగూడెం



పండుగల్లో తీపి రుచుల కోసం తెల్లబెల్లంను ఎక్కువగా వాడుతుంటారు. ఆంక్షలతో తెల్లబెల్లం దొరకడం లేదు. పండగల్లో ఇంటికి సరిపడ బెల్లం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

'ఉస్మానియా' ఆర్‌ఎంవోకు మాతృ వియోగం


అఫ్జల్‌బీ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న పెద్ది, ఎంపీపీ

నెక్కొండ: హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో రీజనల్ మెడికల్ ఆఫీసర్(ఆర్‌ఎంవో) మహ్మద్‌రఫీ తల్లి అఫ్జల్‌బీ (75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతదేహానికి నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, జడ్పీటీసీ-ఆఫ్జల్ సభ్యురాలు సుల్తాత్ స్వీర్, వైస్ ఎంపీపీ సారంగపాణి, నాయకులు శివకుమార్, శ్రీకాంత్, యాకయ్య, వాగ్యానాయక్, లింగ్యానాయక్ ఉన్నారు.

పోలీసుల నాకబందీ

అత్యుత్సాహం చూపారంటు వాహనదారుల విస్మయం

చిన్నగూడూరు: ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఏఎస్ఐ భిక్షపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నాకబందీలో భాగంగా వాహన తనిఖీలు చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటలకు వాహనాల తనిఖీ నిర్వహించారు. పట్టుకున్న వాహనాల్లో వివిధ ధృవీకరణ పత్రాలు లేని వారిని రాత్రి వరకు వేచి ఉంచారు. దీంతో పలువురు వాహనదారులు పోలీసులు అత్యుత్సాహం చూపుతున్నారని వాపోయారు. జరిమానా విధిస్తే చెల్లించి వెళ్లిపోతామని రాత్రి వరకు తమను ఉంచడం ఏంటని ఫ్రెండ్లీ పోలీస్ విధానం అంటే ఇదేనా అంటు విస్మయం వ్యక్తం చేశారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

రూ. 15 వేల విలువైన వస్తువులు అపహరణ


కొమ్ములవంచ శివారు రూప్లా తండా సమీపంలోని దుర్గమ్మ ఆలయాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ శివారు రూప్లా తండా సమీపంలో ఉన్న దుర్గమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన బుధవారం తెల్లవారు జామున వెలుగులోకి వచ్చింది. ఇన్‌చార్జి ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అమ్మవారికి అలంకరించిన రెండు పుస్తెలు, వెండి పాదాలు అపహరించారన్నారు. వాటి విలువ సుమారు రూ.15 వేలు ఉంటుందన్నారు. గుగులోతు హచ్చు, లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుగులోతు మాలూనాయక్, శంకర్, రవి, సతీష్, చంద్రూ, కిషన్‌నాయక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

'మిషన్ భగీరథ' క్రేన్ తగిలి వ్యక్తి మృతి

- నష్టపరిహారం చెల్లించాలని బంధువుల బైఠాయింపు
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యా

మరిపెడ: మండల కేంద్రంలోని కార్గీల్ అమరవీరుల స్థూపం వద్ద మిషన్ భగీరథ పనులు చేస్తున్న క్రేన్ తగిలి గుగులోతు రవి(32)బుధవారం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఎల్లంపేట గ్రామ శివారు లచ్యా తండాకు చెందిన ఆటోడ్రైవర్ గుగులోతు రవి ప్రయాణికులను మండల కేంద్రానికి చేర్చి కార్గీల్ అమరవీరుల స్థూపం నుంచి నడుచుకుంటు వెళ్తుండగా మిషన్ భగీరథ పనులు చేస్తున్న క్రేన్ తలకు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉంది. అతడి భార్య ఫిర్యాదు మేరకు క్రేన్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ తెలిపారు.


రవి(ఫైల్)


న్యాయం చేయాలంటు ధర్నా నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు

రూ. 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కార్గీల్ అమరవీరుల స్థూపం వద్ద రహదారిపై మృతదేహంతో బంధువులు బైఠాయించారు. సుమారు గంట పాటు ధర్నా నిర్వహించారు. దీంతో ఎస్సై నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తానడంతో ఆందోళన విరమించారు. కాగ మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రెడ్యానాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామసహాయం రంగారెడ్డి, ఎంపీపీ తాళ్లపల్లి రాణిశ్రీనివాస్, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షుడు రవిచంద్ర, తాళ్లపల్లి శ్రీను, యమ్డీ ఆయూబ్‌పాషా, సర్పంచ్ పానుగోతు రాంలాల్ పరామర్శించారు.

అభివృద్ధి చెందని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి


మండుల బజారులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ భూక్య ఉమ

మునిసిపల్ ఛైర్‌పర్సన్ భూక్య ఉమ

మహబూబాబాద్ టౌన్: పట్టణంలో అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి దశల వారిగా అభివృద్ధి చేస్తున్నామని మునిసిపల్ ఛైర్‌పర్సన్ భూక్య ఉమ అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 15వవార్డు పరిధిలోని పత్తిపాక శివారు మండుల బజారులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.50 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మునిసిపల్ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తున్నామని చెప్పారు. పట్టణంతో పాటు శివారు కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు స్వాతి, మార్నేని వెంకన్న, చలమల్ల నారాయణ, ఎమ్డీ. ఫరీద్, నిమ్మల శ్రీనివాస్,మేనేజర్ రాజన్న, ఏఈ సీహెచ్. ఉపేందర్, శంకర్ , సతారపు సోమయ్య, బాలరాజు, సిరిపురం వీరన్న, రాజమ్మ పాల్గొన్నారు.

గణేష్ మండపాల నిర్వాహకులకు కౌన్సిలింగ్


గాంధీపురంలో నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న రూరల్ సీఐ

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి, రెడ్యాల, గాంధీపురం గ్రామాల్లో బుధవారం రూరల్ సీఐ ముత్తులింగయ్య, ఎస్సై జితేందర్ వినాయక నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లోని మండపాల్లో రాత్రిపూట రక్షణగా నిర్వాహకుల కమిటీలను ఏర్పాటు చేసుకుని ఇద్దరు, ముగ్గురు కాపలా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌వైర్లు, అలంకరణ విషయంలో జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరుగకుండ చూసుకోవాలన్నారు. 9వరోజు నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అపశృతులు జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు తప్పకుండ పాటించాలని సూచించారు.

15 వ రోజుకు చేరిన మండల సమాఖ్య ఉద్యోగుల దీక్షలు

మహబూబాబాద్ రూరల్: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మండల సమాఖ్య ఉద్యోగులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు బుధవారం 15వ రోజుకు చేరుకున్నాయి. మండల సమాఖ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ కనీస వేతనం రూ.18 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఏడు వేల వేతనం సరిపోవడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో శోభారాణి, నర్సమ్మ, సురేష్, చంద్రమ్మ, కోటేశ్వర్‌రావు, శ్రీలత, జననిదేవి, నిర్మల, రవికుమార్, శారద, మమత, సుజాత పాల్గొన్నారు.

సామూహిక సెలవును విజయవంతం చేయాలి

సెప్టెంబర్ 1న నిర్వహించే ర్యాలీలో పాల్గొనాలి
సీపీఎస్‌ను రద్దుచేసే వరకు విశ్రమించేదిలేదు
ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాల పిలుపు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దుచేసే వరకు విశ్రమించేదిలేదని మహబూబాబాద్ పీఆర్టీయూ టీటీ జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల సతీష్‌రెడ్డి తెలిపారు. సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలో నిరసన, ర్యాలీ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. బుధవారం నిర్వహించిన టీటీజాక్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ....సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి పెన్షన్ వ్యతిరేకదినంగా పాటించి ప్రభుత్వానికి నిరసన తెలుపాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుంశావళి, సూర్యప్రకాష్, వాణి, బి.వెంకన్న, బద్రినారాయణ, చీకటి సమ్మయ్య, ఈశ్వర్‌కుమార్, రామ్మూర్తి, వెంకట్‌రెడ్డి, కిషన్ నాయక్, గణేష్, మధుసూదన్‌శర్మ పాల్గొన్నారు.

పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో....

సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలనీ పీఆర్టీయూ తెలంగాణ మానుకోట జిల్లా అధ్యక్షుడు దేవేందర్ అన్నారు. మహబూబాబాద్‌లో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దుకైపోరాడుతున్న ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు దినాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాంజీ, హల్యానాయక్, జేతురాం, సుధాకర్, రామచంద్రు, రవీందర్, నవీన్, సురేష్, ఖలీల్, సాధిక్, కుమారస్వామి, ఆదిరెడ్డి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ సమావేశంలో మాట్లాడుతున్న టీటీ జేఏసీ జిల్లా చైర్మన్ సతీష్‌రెడ్డి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో...

సీపీఎస్ రద్దు కోరుతూ సెపెంబర్1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు మల్లారెడ్డి, గోవర్ధన్, ప్రభాకర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు స్థానిక డీఈవో కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్ళి గాంధీ పార్కులో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంధ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో...

సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్‌ను కొనసాగించాలని అంధ ఉపాధ్యాయ సంఘం నాయకులు నూనెల రాజ్‌కుమార్, క్రిష్ణయ్య, నవీన్‌లు అన్నారు. సీపీఎస్ విధానంతో 2004 సంవత్సరం తర్వాత విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి పెన్షన్ విద్రోహ దినంగా ర్యాలీలు చేపట్టి ప్రభుత్వానికి నిరసన తెలియచేయాలన్నారు.


కేసముద్రం ఎంపీడీవోకు సామూహిక సెలవుపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

కార్యదర్శుల సామూహిక సెలవుపత్రం

కేసముద్రం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవు పత్రాన్ని ఎంపీడీవో అరుణాదేవికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల ప్రధాన కార్యదర్శి చిల్క కరుణాకర్, ఈవోపీఆర్డీ అపర్ణ, కార్యదర్శులు ఉప్పలయ్య, రఘువీర్, మంజుల, అలీ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ...

టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ ఆవరణలో సీపీఎస్ ఉద్యోగుల చీకటి దినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండారు హరికృష్ణ, కె.రవీందర్, ఎం.గీత, ఎన్.నర్సింహారాజు, జి.కోటేశ్వర్, కె.రమేష్, జి.మోహనకృష్ణ, జీవీ.మేరి, ఎస్.ఉపేందర్, ఎస్‌కే.సయ్యద్, మహేందర్, చక్రపాణి, రాధిక పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సామూహిక సెలవు

మహబూబాబాద్ క్రైం : జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సామూహిక సెలవు పత్రాన్ని బుధవారం ఇన్‌చార్జి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చింత రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 యూనియన్, వైద్య విధాన పరిషత్ విభాగం రాష్ట్ర కో కన్వీనర్ భైరపాక శ్రీనివాస్, వైద్యులు రాజ్‌కుమార్, అన్నపూర్ణ రెడ్డి, మాలతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, స్టాఫ్‌నర్సులు డి.శారా, కె.సుజాత, కె.హైమవతి, ఐ.రాణి, జి.కళావతి, జె.స్రవంతి, ఎండి.మస్రత్, జూనియర్ అసిస్టెంట్ బి.ఉషారాణి, నాల్గవ తరగతి ఉద్యోగులు బి.లక్ష్మి, ఆర్.జనార్ధన్, మహమూద, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సభ్యులు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


జిల్లా ఆస్పత్రిలో సామూహిక సెలవు పత్రాన్ని ఇంచార్జి సూపరింటెండెంట్‌కు అందజేస్తున్న సిబ్బంది

సాక్షర భారత్ వీసీవోల నిరవధిక సమ్మె


నిరవధిక సమ్మె చేస్తున్న వీసీవోలు

నెల్లికుదురు: సాక్షరభారత్ వీసీవోల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సాక్షరభారత్ వీసీవోల ఆధ్యర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వీసీవోల సంఘం డివిజన్ అధ్యక్షురాలు పెరమాండ్ల రామతార మాట్లాడుతూ వీసీవోలకు నెలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. హెల్త్‌కార్డులు, హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోవోల సంఘం మండల అధ్యక్షురాలు ఇందిర వివిధ గ్రామాల వీసీవోలు పాల్గొన్నారు.

'అఖిల పక్షం ఆధ్వర్యంలో రైతు కమిటీలు వేయాలి'

నెల్లికుదురు: ప్రభుత్వం ఏర్పాటు చేసే రైతు కమిటీలను అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు పెరమాండ్ల పుల్లయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఏక పక్షంగా రైతు కమిటీలు ఏర్పాటు చేయడంతో రైతులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం టీఆర్‌ఎస్ నాయకులనే కమిటీ సభ్యులుగా నియమించడం విరమించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, నర్సయ్య, మల్లయ్య, యాదగిరిరెడ్డి, మల్లారెడ్డి, నారాయణనాయక్, వీర్యా, యాకయ్య, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఏర్పాటుపై మౌనం వీడాలి

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్

మహబూబాబాద్ రూరల్: మానుకోటకు మంజూరైన గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై ఈ ప్రాంత గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీ మౌనం వీడాలని భారతీయ జనతా యువ మోర్చ (బీజేవైఎం) జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు కోరుతూ బీజేపీ గిరిజన మోర్చ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికి స్థానిక ప్రజా ప్రతినిధులు అటు వైపు కన్నెత్తి కూడ చూడలేదని ఆరోపించారు. యూనివర్శిటీ ములుగుకు తరలిపోతోందని వార్తలు వస్తున్నా ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మానుకోటలో గిరిజన యూనివర్శిటీని నెలకొల్పేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మౌనం వీడకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రమేష్‌నాయక్, పృధ్వీరాజ్, చుక్కల నరేష్, పల్లె సందీప్, అఖిల్, రవిశంకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంపత్

'సబ్సిడీ వ్యవసాయ యంత్రాలకు దరఖాస్తు చేసుకోవాలి'

నెల్లికుదురు: సబ్సిడీ వ్యవసాయ యంత్రపరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2017- 18 గాను మండలానికి 50 శాతం రాయితీపై 826 యూనిట్లకు రూ.67.45 లక్షలు కెటాయించినట్లు తెలిపారు. ట్రాక్టర్లు జనరల్ 11, ఎస్టీ 1, మినీట్రాక్టర్‌లు జనరల్ 1, ట్రాక్టర్ పరికరాలు జనరల్ 3, ఎస్సీ 2, ఎస్టీ 1, స్ప్రేయర్లు జనరల్ 6, ఎస్సీ 3, ఎస్టీ 1, కోత యంత్రాలు జనరల్ 1, రోటవేటర్లు జనరల్ 9 ఎస్సీ 3 ఎస్టీ 2, పవర్‌టిల్లర్ 1, టార్పలీన్లు జరల్ 600 ఎస్సీ 123ఎస్టీ 55, సోలార్ ఫిన్సింగ్ ఎస్సీ 3 కేటయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'విద్యార్థి ఆత్మహత్యపై న్యాయ విచారణ జరిపించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : హైదరాబాద్‌లోని ప్రగతినగర్ నారాయణ జూనియర్ కాలేజీలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నాగసాయి కిరణ్ ఆత్మహత్యపై న్యాయ విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పోరేట్ కళాశాలలో రోజురోజుకు విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు శ్రావణ్, వేణు, ప్రభు, నవీన్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో అపూర్వ ఆదరణ

మానుకోట అసెంబ్లీ నియోజకవర్గంలో 80వేల సభ్యత్వాలు
జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్: కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో అపూర్వ స్పందన లభిస్తోందని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అర్బన్‌తో పాటు నాలుగు రూరల్ మండలాల సభ్యత్వ నమోదును పూర్తి చేసుకుని అందుకు సంబంధించిన పుస్తకాలను గాంధీభవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి శారదకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి మానుకోట జిల్లాలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అందుకు నిదర్శనం ఒక్క మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోనే 80 వేల సభ్యత్వాలు పూర్తి చేయడమేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ అని ఆ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. వచ్చే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్యమని జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర, జడ్పీ ఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదు పుస్తకాలను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి

15 వ రోజుకు చేరిన మండల సమాఖ్య ఉద్యోగుల దీక్షలు

మహబూబాబాద్ రూరల్: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మండల సమాఖ్య ఉద్యోగులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు బుధవారం 15వ రోజుకు చేరుకున్నాయి. మండల సమాఖ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ కనీస వేతనం రూ.18 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఏడు వేల వేతనం సరిపోవడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో శోభారాణి, నర్సమ్మ, సురేష్, చంద్రమ్మ, కోటేశ్వర్‌రావు, శ్రీలత, జననిదేవి, నిర్మల, రవికుమార్, శారద, మమత, సుజాత పాల్గొన్నారు.

సామూహిక సెలవును విజయవంతం చేయాలి

సెప్టెంబర్ 1న నిర్వహించే ర్యాలీలో పాల్గొనాలి
సీపీఎస్‌ను రద్దుచేసే వరకు విశ్రమించేదిలేదు
ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాల పిలుపు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దుచేసే వరకు విశ్రమించేదిలేదని మహబూబాబాద్ పీఆర్టీయూ టీటీ జేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల సతీష్‌రెడ్డి తెలిపారు. సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలో నిరసన, ర్యాలీ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. బుధవారం నిర్వహించిన టీటీజాక్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ....సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి పెన్షన్ వ్యతిరేకదినంగా పాటించి ప్రభుత్వానికి నిరసన తెలుపాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుంశావళి, సూర్యప్రకాష్, వాణి, బి.వెంకన్న, బద్రినారాయణ, చీకటి సమ్మయ్య, ఈశ్వర్‌కుమార్, రామ్మూర్తి, వెంకట్‌రెడ్డి, కిషన్ నాయక్, గణేష్, మధుసూదన్‌శర్మ పాల్గొన్నారు.

పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో....

సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలనీ పీఆర్టీయూ తెలంగాణ మానుకోట జిల్లా అధ్యక్షుడు దేవేందర్ అన్నారు. మహబూబాబాద్‌లో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దుకైపోరాడుతున్న ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు దినాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాంజీ, హల్యానాయక్, జేతురాం, సుధాకర్, రామచంద్రు, రవీందర్, నవీన్, సురేష్, ఖలీల్, సాధిక్, కుమారస్వామి, ఆదిరెడ్డి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ సమావేశంలో మాట్లాడుతున్న టీటీ జేఏసీ జిల్లా చైర్మన్ సతీష్‌రెడ్డి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో...

సీపీఎస్ రద్దు కోరుతూ సెపెంబర్1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు మల్లారెడ్డి, గోవర్ధన్, ప్రభాకర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు స్థానిక డీఈవో కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్ళి గాంధీ పార్కులో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంధ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో...

సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్‌ను కొనసాగించాలని అంధ ఉపాధ్యాయ సంఘం నాయకులు నూనెల రాజ్‌కుమార్, క్రిష్ణయ్య, నవీన్‌లు అన్నారు. సీపీఎస్ విధానంతో 2004 సంవత్సరం తర్వాత విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి పెన్షన్ విద్రోహ దినంగా ర్యాలీలు చేపట్టి ప్రభుత్వానికి నిరసన తెలియచేయాలన్నారు.

కార్యదర్శుల సామూహిక సెలవుపత్రం


కేసముద్రం ఎంపీడీవోకు సామూహిక సెలవుపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

కేసముద్రం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవు పత్రాన్ని ఎంపీడీవో అరుణాదేవికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల ప్రధాన కార్యదర్శి చిల్క కరుణాకర్, ఈవోపీఆర్డీ అపర్ణ, కార్యదర్శులు ఉప్పలయ్య, రఘువీర్, మంజుల, అలీ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ...

టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆవరణలో సీపీఎస్ ఉద్యోగుల చీకటి దినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండారు హరికృష్ణ, కె.రవీందర్, ఎం.గీత, ఎన్.నర్సింహారాజు, జి.కోటేశ్వర్, కె.రమేష్, జి.మోహనకృష్ణ, జీవీ.మేరి, ఎస్.ఉపేందర్, ఎస్‌కే.సయ్యద్, మహేందర్, చక్రపాణి, రాధిక పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సామూహిక సెలవు

మహబూబాబాద్ క్రైం : జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సామూహిక సెలవు పత్రాన్ని బుధవారం ఇన్‌చార్జి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చింత రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 యూనియన్, వైద్య విధాన పరిషత్ విభాగం రాష్ట్ర కో కన్వీనర్ భైరపాక శ్రీనివాస్, వైద్యులు రాజ్‌కుమార్, అన్నపూర్ణరెడ్డి, మాలతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, స్టాఫ్‌నర్సులు డి.శారా, కె.సుజాత, కె.హైమవతి, ఐ.రాణి, జి.కళావతి, జె.స్రవంతి, ఎండి.మస్రత్, జూనియర్ అసిస్టెంట్ బి.ఉషారాణి, నాల్గవ తరగతి ఉద్యోగులు బి.లక్ష్మి, ఆర్.జనార్ధన్, మహమూద, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సభ్యులు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


జిల్లా ఆస్పత్రిలో సామూహిక సెలవు పత్రాన్ని ఇంచార్జి సూపరింటెండెంట్‌కు అందజేస్తున్న సిబ్బంది

సాక్షర భారత్ వీసీవోల నిరవధిక సమ్మె


నిరవధిక సమ్మె చేస్తున్న వీసీవోలు

నెల్లికుదురు: సాక్షరభారత్ వీసీవోల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సాక్షరభారత్ వీసీవోల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వీసీవోల సంఘం డివిజన్ అధ్యక్షురాలు పెరమాండ్ల రామతార మాట్లాడుతూ వీసీవోలకు నెలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. హెల్త్‌కార్డులు, హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీపీవోల సంఘం మండల అధ్యక్షురాలు ఇందిర వివిధ గ్రామాల వీసీవోలు పాల్గొన్నారు.

ప్రగతికి కృషి చేయాలి

నర్సింహులపేట: సర్కారు బడుల్లో విద్యా ప్రగతి కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంఈవో వెంకన్నగౌడ్ కోరారు. బుధవారం మండలంలోని కొమ్ములవంచ యూపీఎస్, సబ్‌స్టేషన్‌తండా పీఎస్‌ఎలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాసన ప్రతిభను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీను, రవీందర్, వెంకన్న, సీఆర్‌పీలు వీరన్న, రవి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో 'వేరుశనగ'

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఆగ్రో ఏజెన్సీలో వేరుశనగ బస్తాలు అందుబాటులో ఉన్నట్లు ఏవో హరిప్రసాద్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావల్సినరైతులు ఆగ్రోస్‌లో సంప్రదించాలన్నారు.

పంట సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

తొర్రూరు: రైతులు పంట సాగులో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి బానోతు వెంకన్న సూచించారు. బుధవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో పత్తిపంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో రసం పీల్చే పురుగుల నివారణకు ఎసిపేట్ మందును లీటర్‌నీటికి 1.5 గ్రాములు, బోరాన్ 1 గ్రామ్, చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు గట్లమీద పెంచుకోవడానికి స్టంప్స్(టేకు వేర్లు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో భీమ్లానాయక్ పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలి

తొర్రూరు: మండలంలో నిర్దేశించిన మేరకు హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని ఎంపీపీ కర్నె సోమయ్య కోరారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో రైతులకు మొక్కలను పంపిణీ చేయడంతో పాటు వాటిని పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల వారిగా మొక్కల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ రంగాచారి, ఏవో బానోతువెంకన్న, ఏపీవో భీమ్లానాయక్, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఈసీనరేష్, ఫారెస్ట్ ఆఫీసర్ మాధవి పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లాపై సాంస్కృతిక ప్రదర్శనలు

తొర్రూరు: మండలంలోని ఫత్తేపురం యూపీఎస్‌లో బుధవారం వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుల సమక్షంలో మీజిల్స్, రూబెల్లాపై సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ కొండయ్య మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు టీకాలు వేయించాలన్నారు.కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మినారాయణ, ధరావత్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

ఐవీఎఫ్ తొర్రూరు మండల కమిటీ ఎన్నిక

తొర్రూరు: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లాఅధ్యక్షుడు బిజ్జాలశ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షుడిగా చిదర ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా సకినాల శోభన్‌కుమార్, కోశాధికారిగా తమ్మి సుధాకర్, పట్టణ అధ్యక్షుడిగా బిజ్జాల సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వేద వెంకటేశ్వర్లును నియమించినట్లు తెలిపారు.

కవి సమ్మేళనానికి పేర్లు నమోదు చేసుకోవాలి

తొర్రూరు: సెప్టెంబర్ 3న జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే కవి సమ్మేళనంలో పాల్గొనడానికి పేర్లు నమోదు చేసుకోవాలని ఇమ్మడి రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి కలిగిన వారు సెల్ నెంబర్ 9573063745లో సంప్రదించాలన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చిన్నగూడూరు: రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మూల మురళీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుండంరాజు పల్లిలో ఆయన మాట్లాడారు. రైతులకు రానున్న సాగు కాలంలో రూ.4వేల చొప్పున నగదు అందజేసేందుకు చర్యలు తీసుకుటుందన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో అపూర్వ ఆదరణ

మానుకోట అసెంబ్లీ నియోజకవర్గంలో 80వేల సభ్యత్వాలు
జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్: కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో అపూర్వ స్పందన లభిస్తోందని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అర్బన్‌తో పాటు నాలుగు రూరల్ మండలాల సభ్యత్వ నమోదును పూర్తి చేసుకుని అందుకు సంబంధించిన పుస్తకాలను గాంధీభవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి శారదకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి మానుకోట జిల్లాలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అందుకు నిదర్శనం ఒక్క మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోనే 80 వేల సభ్యత్వాలు పూర్తి చేయడమేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ అని ఆ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. వచ్చే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్యమని జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర, జడ్పీ ఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదు పుస్తకాలను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి

పెనుగొండ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

కేసముద్రం : మండలంలోని పెనుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రావుల చిన్నకొము రయ్యను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ బుధవా రం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా తాళ్లపెల్లి ఐలయ్య, లాక ఉపేందర్, ప్రధాన కార్యదర్శులుగా పైండ్ల శ్రీనివాస్, మంగ శివ, కోశాధికారిగా అజ్మీరా బిచ్చు, సహాయ కార్యదర్శులుగా గాడిపెల్లి వీరస్వామి, షేక్ అమర్‌లను ఎన్నుకున్నట్లు ఆయన వెల్లడించారు.


కొమురయ్య


వేంకటేశ్వరబజార్‌లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ

శాంతియుతంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : గణేష్ ఉత్సవాలను ప్రతీ ఒక్కరు శాంతియుతంగా నిర్వమించుకోవాలని మునిసిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమ అన్నారు. మహబూబాబాద్‌లోని 24వ వార్డు శ్రీవేంకటేశ్వరబజారులో శ్రీరాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో చైర్‌పర్సన్ పాల్గొ ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించా రు. కార్యక్రమంలో మూలగుండ్ల వంశీ, కౌన్సిలర్లు బొమ్మ వెంకటే శ్వర్లు, చలమల నారాయణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షుడు ఉప్పల వంశీకుమార్, శ్రీనివాస్, యూత్ సభ్యులు శ్రీరామ్‌నాయక్, శివారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

❖ అద్దెభవనంలో అవస్థలు ❖ దారిలేక ఇబ్బందులు ❖ పట్టించుకోని ఐసీడీఎస్ అధికారులు


సోనియాగాంధీ తండాలో పిల్లర్లకే పరిమితమైన అంగన్‌వాడీ భవనం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మం డలం బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం గ్రామశివారు సోనియా గాంధీ తండాలో నూతన అంగన్‌వాడీ భవనానికి నిధు లు మంజూరైనా భవనం నిర్మాణం మాత్రం పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయింది. ఆ ప్రాంతం మొత్తం పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో నిండిపోయింది. 2012-13 ఆర్థిక సంవత్సరానికి బీఆర్‌జీఎఫ్ నిధుల నుంచి అంగన్ వాడీ భవన నిర్మాణానికి రూ.1.33 లక్షలతోపాటు మండ ల పరిషత్ నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరు కాగా రూ.2లక్షలను కాంట్రాక్టర్ డ్రా చేసుకుని పనులు ప్రారం భించాడు. ఆ పనులు పిల్లర్లస్థాయి వరకు సాగాయి. కాం ట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. దీంతో పక్కనే ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న గమ్యతండాలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని అంగన్‌వాడీసెంటర్ ఏర్పాటు చేయడంతో ఆ తండాలోని గిరిజన చిన్నారులు, గర్భిణు లు, బాలింతలు ఒక కిలోమీటర్ నడిచి వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పం దించి డబ్బులు డ్రా చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసు కొని, భవనం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని తండావాసులు కోరుతున్నారు.


ముళ్లపొదల్లో అంగన్‌వాడీ భవనం

నడవాలంటేనే ఇబ్బందిగా ఉంది: తేజావత్ బుజ్జి, అంగన్‌వాడీ టీచర్



మా తండాలో అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా నిర్మాణం చేయడంతో పక్క తండాలో ఓ ఇల్లును అద్దెకు తీసుకుని సెంటర్ నిర్వహిస్తున్నాం. సోనియాగాంధీ తండా నుంచి గమ్యతండా వరకు సుమారు కిలోమీటర్ పైన దూరం ఉంటుంది. అక్కడ నుంచి ప్రతీరోజు పిల్లలు, గర్భిణు లు, బాలింతలు నడిచిరావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తండాలోని అంగన్‌వాడీ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి.


కేసముద్రం ఆర్యవైశ్యభవన్‌లో కోలాటం ఆడుతున్న మహబూబాబాద్ వాసవి మహిళా కోలాట బృందం

ఆర్యవైశ్యభవన్‌లో మహిళల కోలాటం

కేసముద్రం : కేసముద్రం ఆర్యవైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక మండపం వద్ద మహబూబాబాద్‌కు చెందిన శ్రీ వాసవి నటరాజ వీరభద్రస్వామి మహిళా కోలాట బృందం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కళా ప్రదర్శనలు ఇచ్చారు. పలు పాటలకు లయబద్ధంగా కోలాటలతో నృత్యాలు అందరిని అలరించాయి. ఈ బృందం అధ్యక్షురాలు బవిరిశెట్టి రాధిక, ఉపా ధ్యక్షురాలు కేదాసు ఉమారాణిలు మాట్లాడుతూ మహబూబాబాద్‌లో గత కొన్నేళ్లుగా ఉన్న మా సంస్థ పేరుతో ఇటీవలి కాలంలో కొందరు చెప్పుకుంటూ ప్రదర్శనలిస్తున్నారని, వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

సమస్యల్లో ఆర్యూబీ, ఆర్వోబీ

సీపీఐ నేతలు అజయ్, పెరుగుకుమార్

మహబూబాబాద్ టౌన్: ప్రజలు, వాహనదారుల రవా ణా సౌకర్యం కోసం మానుకోట పట్టణంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జీ (ఆర్యూబీ)లో నీళ్లునిలిచి ఇబ్బందికరంగా మారడంతో పాటు రైల్వే ఓవర్ బ్రిడ్జీ (ఆర్వోబీ)పై పెచ్చు లూడి విద్యుత్ దీపాలు లేక చీకటిమయంగా మారిందని సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్ ఆరోపించారు. మహబూబాబాద్‌లో ఆర్యూ బీ, ఆర్వోబీ, ఎన్‌హెచ్- 365 రహదారి ప్రాంతాలను బుధ వారం సీపీఐ బృందం సందర్శించింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరుతో ఆర్యూబీ, ఆర్వోబీ, నేషనల్ హైవే ప్రధాన రహదారులపై సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఆర్యూబీలో చిన్న వర్షం కురిసినా నీరు నిలిచి బురదమయంగా మారి వాహనదా రులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, తోట విజయ్, మందశంకర్, ప్రసాద్, వీరన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డు కాలనీలో హరితహారం

మహబూబాబాద్ టౌన్: హరితహారంలో భాగంగా పట్టణ శివారు హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం ఆ కాలనీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవా లని చెప్పారు. అందరు కలిసి కట్టుగా మొక్కలు నాటి సంరక్షి స్తేనే భావి తరాలకు మనగడ సాధ్యమని వివరించారు. హరిత హారంలో ప్రతి ఒక్కరు భాగస్వా ములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డిలింగన్న, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరారెడ్డి, శంకర్‌రావు పాల్గొన్నారు.


హౌజింగ్ బోర్డు కాలనీలో మొక్కలు నాటుతున్న వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

మున్నేరులో నిమజ్జనం


విద్యాభారతీ పాఠశాలలో పూజలు చేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ తక్కెళ్లపల్లి విజితాప్రభాకర్‌రావు

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని జమాండ్ల పల్లి శివారు ముత్యాలమ్మగూడెం విద్యాభారతీ పాఠశాలలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తక్కెళ్లపల్లి విజిత ప్రభాకర్‌రావు పాఠశాలలో వినాయక చవితి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మండపాన్ని రంగురంగుల తోరణాలతో అలకరించి ఐదు రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన శ్రీవి వేకనంద సంస్కృతిక సమితి మండలి సభ్యులచే కట్టెల కోలాటం, చిరుతల భజన, విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జమాండ్లపల్లి గ్రామపూరవీధుల గుండా ట్రాక్టర్‌పై గణపతి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో గ్రామ స్థులు, విద్యార్థులు భారీగా హాజరయ్యారు. అనంతరం జమాండ్లపల్లి శివారు మున్నేరువాగులో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గోరుగంటి వెంగళ్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సర్వోత్తమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు సీహెచ్.రాణి, సీహెచ్.వీరభద్రాచారి, జ్యోతి, అనూష, శ్యాంప్ర సాద్, శ్రీనివాస్, కుమార్, ప్రియాంక, మౌనిక, ప్రదీప్, పృధ్వీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నేరులో...

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: మహబూబాబాద్ పట్ట ణంలోని మహర్షి విద్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాన్ని బుధవారం స్థానిక మున్నేరువాగు లో నిమజ్జనం చేశారు. వినాయక చవితి పర్వదినాన ఏర్పా టు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఐదు రోజులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మున్నేరు వాగులో నిమజ్జనం చేశారు. విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ విగ్రహాన్ని గంగమ్మ చెంతకు తరలించారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ సుధాఅర్జున్‌రెడ్డి, డైరెక్టర్లు సూర్యకుమారి, ప్రిన్సిపాల్ మనోహర్, ఏవో వెంగల్‌రావు పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో అన్నదానం ...

కేసముద్రం : మండలంలోని ఇనుగుర్తి గ్రామ పెద్ద బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అన్న దానాన్ని ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్, చాగంటి జంపయ్య, సురేష్, సతీష్, బం డి సంతోష్, చింటు, మామిడాల వీరన్న పాల్గొన్నారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు: మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో బైండ్ల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బ్రాహ్మణకొత్తప ల్లిలో, ఆదర్శన్యూకాలనీలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రు ల్లో భాగంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ జలుకర యాలాద్రి, యూత్ సభ్యులు శ్రీధర్, యాకయ్య, రామూర్తి, మురళి, భాగ్యలక్ష్మీ, నితిన్, వీరన్న, అశోక్, బిర్రుయాకయ్య, రాజ్‌కు మార్, లింగమూర్తి, వేణు, శ్రీపాల్‌రెడ్డి, తాళ్లవెంకట్‌రెడ్డి, శంక ర్, మడుపు దేవేంద్రాచారి, వెంకన్న పాల్గొన్నారు.


మహబూబాబాద్ మున్నేరు వాగులో వినాయకుడి నిమజ్జనం చేసేందుకు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు

గణేష్ విగ్రహంవద్ద డీఎస్పీ పూజలు

గూడూరు: గూడూరు మండల కేంద్రంలో బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణపతి విగ్ర హానికి మహబూబాబాద్ డీఎస్పీ రాజమహేంద్రనాయక్‌తో పాటు స్థానిక సీఐ రమేష్, ఎస్సై రామారావు, రేంజర్ రాజయ్య, ఏవో రాకేష్‌న ఎంపీపీ చెల్పూరి వెంకన్న, అరవింద పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, మేరుగు సుద ర్శన్, మహిపాల్ పాల్గొని పూజలు చేశారు.

ఆంధ్రజ్యోతి
5
తొర్రూరు
మహబూబాబాద్। గురువారం 31 ఆగస్టు 2017
తొర్రూరు । నర్సింహులపేట। దంతాలపల్లి । పెద్ద వంగర। మరిపెడ । చిన్నగూడూరు।

ముదిరాజ్ మహాసభ మండల కమిటీ

తొర్రూరు: తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ తెలిపారు. అధ్యక్షుడిగా కొత్తూరు రమేష్, ప్రధాన కార్యదర్శిగా గంధం చంద్రమూర్తి, ఉపాధ్యక్షులుగా బి.లింగయ్య, కె.నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా కనుకుంట్ల రాము, సహాయకార్యదర్శులుగా బి.దశరథం, కుంట వాసు, ప్రచార కార్యదర్శిగా పాండవుల వెంకన్న,కోశాధికారిగా ఆర్.రవిని ఎన్నుకున్నారు.


కొత్తూరు రమేష్, చంద్రమూర్తి

సాక్షరభారతి కో ఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలి


నర్సింహులపేటలో మోకాళ్ళపై నిరసన తెలుపుతున్న వీసీవోలు

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం సాక్షరభారతీ కోఆర్డినేటర్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ రాజారాం మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ కర్నె సోమయ్యకు అందజేశారు. కార్యక్రమంలో జి.సంతోష్, రావుల దామోదర్, శ్రీనివాస్, ప్రసాద్, వెంకన్న, రామ్మూర్తి, వెంకన్న, కవిత, వాణి, రజీయా, రాధిక, రేణుక, రమ, ఎల్లమ్మ, సునిత, అనిత, పూల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: ఉద్యోగ భద్రత కల్పించి, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సాక్షరభారత్ గ్రామ, మండల కోఆర్డినేటర్లు చేస్తున్న నిరసనలో భాగంగా మూడో రోజు బుధవారం మోకాళ్ళపై నిలబడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంసీవో యాకయ్య, వీసీవోలు తిరుమలేష్, కృష్ణ, శ్రీను, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: మండలంలో విధులు నిర్వహిస్తున్న సాక్షరభారతి కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీడీవో శ్యాంసుంధరమూర్తికి బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ లక్పతి, మాధవి, రవి, సమ్మన్న, రవీందర్, సుజాత, మమత తదితరులు పాల్గొన్నారు.

జూన్ నాటికి నియోజకవర్గానికి కాళేశ్వరం నీరు


సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

మరిపెడ: వచ్చే జూన్ వరకు డోర్నకల్ నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్ట్ నీరు తెప్పిస్తానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం భార్గవ ఫంక్షన్ హాలులో నిర్వహించిన టీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎకరాకు రూ. 8 వేలు వచ్చే మే నెలలో బ్యాంక్‌లలో జమచేస్తామన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామసహాయం రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర, సర్పంచ్ పానుగోతు రాంలాల్, యమ్డీ ఆయూబ్‌పాషా, నూకల వేణుగోపాల్‌రెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, టేకులయాదగిరిరెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, గుగులోతు వెంకన్న, గాదె అశోక్‌రెడ్డి, లతీఫ్, హుస్సేన్, గంట్ల మహిపాల్‌రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో గ్లూకోమీటర్ కనబడుట లేదు

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో షుగర్ రోగులను పరీక్షించేందుకు ప్రభుత్వం పంపిణీ చేసిన గ్లూకోమీటర్ పరికరం కనబబడం లేదు. దీంతో వైద్యులు, రోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో షుగర్ పరీక్ష కోసం వచ్చే రోగులుపరికరం లేక ప్రైవేటు ఆస్పత్రులను సంప్రదిస్తున్నారు. ఈవిషయంపై డీడీవో విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా గ్లూకోమీటర్ పీహెచ్‌సీకి పంపిణీ చేసింది వాస్తవమే. ఆపరికరం ఏమైందో విచారణ జరుపుతామని ఆయన తెలిపారు.

వర్సిటీని మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

మరిపెడ: అత్యధిక గిరిజనుల ఉన్న మహబూబాబాద్‌లోనే గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న కోరారు. బుధవారం మరిపెడ ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ సీతారాంనాయక్ జిల్లా ప్రజలకు హామీ ఇచ్చి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ములుగుకు విశ్వవిద్యాలయాన్ని తరలించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామన్నారు. సమావేశంలో మహేష్, కిరణ్, రాజశేఖర్, నాగరాజు, చందు, గణష్, రణదీర్, సంపత్ పాల్గొన్నారు.

వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలి

చిన్నగూడూరు: జిల్లా వ్యాప్తంగా ఖాళీగున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కస్తూర్బా వసతి గృహాలవార్డెన్‌ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్‌చార్జి వార్డెన్‌లకు విధుల నిర్వహణ భారంగా మారిందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని అన్నారు. సమావేశంలో మహేష్, మధు, సుకుమార్ పాల్గొన్నారు.

చీరల పంపిణీకి ఏర్పాట్లు

నర్సింహులపేట: సద్దులు బతుకమ్మ పండుగ పురష్కరించుకొని ప్రభుత్వం సరఫరా చేసే చీరలను అర్హులైన మహిళలందరికి సకాలంలో పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తహసీల్దార్ దేవీ వరప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం హైస్కూల్‌లో చీరల పంపిణీకి చేసే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 10,066 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. వీరికి సెప్టెంబర్ 18, 19న చీరలు పంపిణీ చేస్తామన్నారు.

కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరి రెడ్డి, సర్పంచ్ కొమ్ము ఉపేంద్ర పుల్లయ్య, ఎస్‌డీ సర్వర్‌పాషా, వీఆర్వో వీరసోములు, హెచ్ఎం రమేష్, నాగిరెడ్డి, కొమ్ము ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం ఏర్పాటు చేయాలి

చిన్నగూడూరు: మండల కేంద్రంలో ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుగులోతులక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ పాలన సౌలభ్యం పేరుతో మండలాలు విభజన చేసి అభివృద్ధికి పాలకులు ఆలోచించడం లేదని విమర్శించారు.

సామూహిక సెలవు కోరుతు ఉద్యోగుల వినతి


తొర్రూరులో సెలవు పత్రాలను అందజేస్తున్న ఉపాధ్యాయులు

తొర్రూరు: కాంట్రిబ్యూషన్ పింఛన్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు కోసం పట్టణ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సెలవు పత్రాలను హెచ్ఎం వేణుమాధవరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో సురేందర్, రవీందర్‌రెడ్డి, అరుణ, మధుకర్‌రెడ్డి, స్వరూప, రాణి, దినేష్‌ఖన్నా, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల సురేందర్ జరిగిన కార్యక్రమంలో సోమారపు ఐలయ్య, కుమార్, సాయిలు, రాములు, మల్లయ్య, వీరయ్య, రామచందర్ పాల్గొన్నారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సామూహిక సెలవులను విజయవంతం చేయాలని గిరిజన ఉద్యోగులు డీవీ నాయక్, కిషన్‌నాయక్, నిర్మల, మొతిలాల్ కోరారు. పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఉద్యోగులు సామూహిక సెలవుకు అనుమతి కోరుతూ ఈవోపీఆర్‌డీ రంగాచారికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నిశాంత్, అశోక్, మమత పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 1న మూకుమ్మడి సెలవు పెట్టుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేసేంత వరకు సెలవు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు లిఖిత పూర్వకంగా రాసిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, యాకూబ్అలీ, రాంరెడ్డి, దస్రూ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

చిన్నగూడూరు: సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చిన్నగూడూరు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విజయ్, శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతు సెప్టెంబర్ 1న సాముహిక సెలవులు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

తొర్రూరులో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి


తొర్రూరులో వినాయక పూజల్లో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో రాజు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన పూజల్లో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. వేదపండితుల ఆశీర్వచనం పొందారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం.రవీంద్రచారి, నిరంజన్‌రెడిపాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని మోటార్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సీఐ వి.చేరాలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, ఎంపీపీ కర్నె సోమయ్య, ఉపసర్పంచ్ దొంగరి రేవతి శంకర్ ప్రారంభించారు. స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు. కంఠాయపాలెం గ్రామంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఎస్సై రమణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పల్లె యాకన్న, సర్పంచ్ వీరనాల తారా, ఎంపీటీసీ భాస్కర్ పాల్గొన్నారు.

శాంతియుతంగా నిమజ్జనం చేయాలి

దంతాలపల్లి: మండలంలో కొలువు దీరిన గణపతుల నిమజ్జనాన్ని ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ పాటిబండ్ల సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మరిపెడలో నిమజ్జనం

మరిపెడ: మండల కేంద్రంలో శ్రీరామవిలాస్‌బజార్, పూలబజార్‌లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేశారు. కార్గీల్ అమరవీరుల స్తూపం వద్ద నుంచి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు.

బురదమయమైన రోడ్డు

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలోని కుమ్మరి కాలనీ రోడ్డు బురదమయంగా మారింది. సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తు స్థానికులు బుధవారం రోడ్డుపై నాట్లేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కౌసల్య, సత్తమ్మ, వెంకటమ్మ, ఉప్పలయ్య, రజిత, లచ్చమ్మ, అంజమ్మ, పాల్గొన్నారు.


బురదలో నాట్లేసి నిరసనలో తెలుపుతున్న స్థానికులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొర్రూరు: పట్టణ కేంద్రంలో కొన్ని ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ భాస్కర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని నితిన్‌భవన్, పోలీస్‌స్టేషన్ అన్నారం రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా వాల్యానాయక్



మరిపెడ: మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వరిస్తున్న వాల్యానాయక్‌ను ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉన్నత విద్యా కళాశాల విద్యాశాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'సెప్టెంబర్ 17న విమోచన దినంగా నిర్వహించాలి'

డోర్నకల్ : రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోర్నకల్ జైన్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాన్ని నిర్వహించాలన్నా కేసీఆర్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయిన విమోచన దినోత్సవాన్ని ఎందుకు అధికారికంగా నిర్వహించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస గ్రామంలో బలైన తెలంగాణ సాయుధ పోరాట యోధులకు నివాళ్లులర్పించి వారి కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు సెప్టెంబర్ 3వ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కె.లక్ష్మణ్ డోర్నకల్ మండలానికి విచ్చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో మండల అధ్యక్షులు బాలసాని నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి బసనబోయిన ఉపేందర్, జిల్లా కార్యదర్శి కొత్త దాస్, రాంభద్రం, సునిల్‌పాట్నీ, ఆర్‌కె.నాయక్, రాంబాబు, రమేష్ పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ఉధృతంగా పాఖాల ఏరు


గార్లలో పాఖాల ఏటికి పోటెత్తిన వరద

గార్ల: వారం రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు పాఖాల ఏటికి వరద నీరు పోటెత్తింది. గార్ల సమీపంలో చెక్‌డ్యాంపై రెండు అడుగుల మేర వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో చెక్‌డ్యాంపై రాకపోకలు నిలిచిపోయాయి. గార్ల - డోర్నకల్ నడుమ రెండు భారీ చెక్‌డ్యాంలు ఉండడంతో నీటి నిల్వ సామర్థ్యం ఎక్కువగా ఉండి పాఖాల ఏరు నిండుకుండలా కనపడుతోంది. దీంతో రాంపురం, మద్దివంచ, కొత్త తండా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: అర్జున్‌రెడ్డి
ఎస్-2సినిమాస్: వివేకం, విఐపి-2, అర్జున్‌రెడ్డి, నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి, ఫిదా, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: డిజే దువ్వాడ జగన్నాథం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్: వివేకం, లై, జయ జానకి నాయక
శ్రీదేవిమాల్: అర్జున్‌రెడ్డి,ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవిమాల్: విఐపి-2, నేనే రాజు

కాజీపేట

భవాని: అర్జున్‌రెడ్డి
శాంభవి: విఐపి-2

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయ జానకి నాయక
లక్ష్మి : వివేకం
వెంకట్రామ : అర్జున్ రెడ్డి
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : నేనే రాజు నేనే మంత్రి

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : అర్జున్‌రెడ్డి
అశ్విని : జయ జానకి నాయక
వెంకటేశ్వర : వివేకం

-మహబూబాబాద్ టౌన్


దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కేయూకు మంచి భవిష్యత్ ఉంది..

● న్యాక్ బృందం చైర్మన్ ఎన్‌సీ గౌతం ● ఆసక్తికరంగా ఎగ్జిట్ సమావేశం



ఎగ్జిట్ సమావేశంలో మాట్లాడుతున్న న్యాక్ బృందం చైర్మన్ ఎన్‌సీ గౌతం

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్) : కాకతీయ విశ్వవిద్యాలయానికి మంచి భవిష్యత్ ఉందని, అయితే లోపాలను సరిదిద్దుకుంటూ దూసుకుపోవాలని న్యాక్ బృందం చైర్మన్, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోద్యయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఎన్‌సీ గౌతం చెప్పారు. కేయూలో గత రెండు రోజులుగా సేకరించిన సమాచారాన్ని న్యాక్ బృందం సభ్యులు మూడవ రోజు నివేదిక రూపంలో డ్రాఫ్టింగ్ చేశారు. అనంతరం సాయంత్రం సెనెట్ హాల్‌లో కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎగ్జిట్ సమావేశంలో గౌతం మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతంలో ఉన్న కేయూ ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని ప్రశంసించారు. లోపాలు సర్వసాధారణమే అయినప్పటికీ వాటిని అధిగమించాలనికోరారు. మూడు రోజుల పాటు యూనివర్సిటీలో అన్ని విభాగాలను పరిశీలించి నివేదికను రూపొందించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వంటి సంస్థల నుంచి విరివిగా నిధులు ఇచ్చే దిశలో రికమెండేషన్ చేశామని చెప్పారు. నివేదిక ప్రతిని వీసీ ఆర్. సాయన్నకు అందజేశారు. న్యాక్ బృందం సభ్యులు కన్హయ్య అహుజ, ఏవీ సింగ్ మద్నావత్, హెచ్‌పీ పాంపడే, సంజీవ్‌పురి, వైకే గుప్తా సభ్యులుగా, కన్వీనర్‌గా గౌతం సన్యాల్ వేదిక మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.పురుషోత్తం, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేయూలో ముగిసిన న్యాక్ బృందం పర్యటన

● హాస్టల్ వసతుల్లో తప్ప అన్నింటిలోనూ భేష్ ● 'ఎ' ప్లస్ గ్రేడ్ దక్కుతుందని వర్సిటీ అధికారుల నమ్మకం



న్యాక్ రిపోర్టును వీసీ సాయన్నకు అందజేస్తున్న ఎన్‌సీ గౌతం, ఇతర బాధ్యులు

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్) : కాకతీయ యూనివర్సిటీలో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం పర్యటన బుధవారం ముగిసింది. బృందం కన్వీనర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలో ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు వర్సిటీలోని వివిధ విభాగాలను పరిశీలించారు. బృందంలో కన్హయ్య అహుజ, ఏవీసింగ్ మద్నావత్, హెచ్‌పీ పాంపడే, సంజీవ్‌పురి, వైకేగుప్తా సభ్యులుగా ఉన్నారు. వీరు క్యాంపస్‌లోని అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రగతి, సౌకర్యాలపై ఆరా తీశారు. అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. కాగా, క్యాంపస్‌లో అధ్యాపకులకు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై న్యాక్ బృందం సంతృప్తి వ్యక్తపర్చినట్టు సమాచారం. అయితే యూనివర్సిటీలో విద్యార్థులకు సంబంధించి రెండు అంశాలపై న్యాక్ అధికారులు పెదవి విరిచినట్లు తెలిసింది. హాస్టళ్లలో సరిపడా వసతులు లేకుండా ఇంతమంది విద్యార్థులను ఎలా కేటాయించారని ప్రశ్నించినట్టు తెలి సింది. అలాగే క్రీడా విభాగంలో మూమెంట్ రిజిస్టర్‌పై ఆరా తీసినట్టు తెలిసింది. చిన్న స్థాయి లోపాలున్నప్పటికీ కేయూ న్యాక్ 'ఎ' ప్లస్ గ్రేడ్ సాధిస్తుందని వర్సిటీ అధికారులు భరోసా వ్యక్తం చేస్తున్నారు. అత్యున్నత గ్రేడ్ సాధించినట్లయితే వర్సిటికీ పెద్ద మొత్తంలో యూజీసీ, రూసా, ఇతర ఏజెన్సీల నుంచి నిధులు అందుతాయి. ఒక సారి గ్రేడ్ వస్తే అది ఆరేళ్ల పాటు కొనసాగుతుంది.

ఖాళీ అధ్యాపకులే సమస్య..

కేయూలో ప్రతి డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి అధ్యాపకులతో పాటు కాంట్రాక్టు అధ్యాపకుల వివరాలను కమిటీ తన నివేదికలో పొందుపర్చింది. గ్రేడ్ ఇవ్వడంలో అధ్యాపకుల సంఖ్యను కుడా బేరీజు వేయనున్నారు.

వర్సిటీలో కొంతకాలంగా నియామకాలు లేకపోవడం వల్ల విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా అధ్యాపకులు లేరని తెలిందు. నెల రోజుల్లో కేయూకు ఏ స్థాయి గ్రేడ్ వస్తుందో తెలియనుంది.



భూపాలపల్లిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గణనాథుడికి 101 రకాల ప్రసాదాలను భక్తులు నైవేద్యంగా సమర్పించారు. - ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

బొగత వద్ద 'సరోవరం' సినిమా షూటింగ్



జలపాతం వద్ద సినిమా చిత్రీకరణ దృశ్యం

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ నయాగార అయిన మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద రోజు రోజుకూ సినిమా షూటింగ్‌ల సందడి పెరిగిపోతోంది. బుధవారం శ్రీలత సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న సరోవరం చిత్రంలోని ఓ పాటను జలపాతం వద్ద నటీనటులపై చిత్రీకరించారు. ఇప్పటికే 90శాతం నిర్మాణం పూర్తయిన ఈ సినిమాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు యడవల్లి సురేష్ తెలిపారు. ఈ చిత్రంలో ఛత్రపతి ఫేం శేఖర్ ఒక కీలకమైన రోల్ చేస్తున్నట్లు తెలిపారు. సరోవరం అనే గ్రామంలో జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా తీసుకుని సినిమా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గౌతమ్‌రాజ్, ఫణి, ముఖ్యనటులు నటిస్తుండగా సంగీతం సుమన్‌కశ్యప్, నృత్య దర్శకురాలిగా ప్రేమలత, నిర్మాతగా శ్రీలత వ్యవహరిస్తున్నారు. భవిష్యత్‌లో పెద్ద సినిమాల షూటింగ్ ఇక్కడే నిర్వహించే అవకాశాలు ఉన్నాయని చిత్రబృందం భావించింది. జలపాతం వద్దకు ఛత్రపతి ఫేం శేఖర్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు.

'ములుగు అరణ్యం విప్లవోద్యమానికి కేంద్ర బిందువు'



సభలో మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు టాన్యా

ములుగు(జయశంకర్ జిల్లా) : గోదావరి పరీవాహక ప్రాంతానికి 1969లో చంద్ర పుల్లారెడ్డి రాకతో ములుగు ప్రాంత అరణ్యం విప్లవోద్యమానికి కేంద్ర బిందువుగా మారిందని, ఆయన నిర్మించిన పోరాటం నేటికీ ఆచరణీయమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు టాన్యా అన్నారు. చంద్ర పుల్లారెడ్డి శతజయంతి సభ ములుగులోని డీఎల్ఆర్ గార్డెన్స్‌లో బుధవారం పార్టీ డివిజన్ కార్యదర్శి నున్న అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న టాన్యా మాట్లాడుతూ 1968లో ఆంధ్రా విప్లవకారుల సమన్వయ కమిటీ పిలుపు మేరకు ములుగు అటవీ ప్రాంతానికి వచ్చిన పుల్లారెడ్డి వృద్ధాప్యాన్ని కూడా లెక్కచేయకుండా ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం వరకు కలియదిరిగి ఉద్యమాన్ని నిర్మించారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, నాయకులు రాజన్న, రాజేందర్, కృష్ణ, దయాకర్, ప్రతాప్‌రెడ్డి, టి.రాజు, తిరుపతి, సారంగం, సమ్మయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

కేంద్రం మెడలు వంచైనా పాత పెన్షన్‌ను సాధించుకుంటాం

● టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి ● ఎంజీఎం కూడలి నుంచి కలెక్టరేట్ కీర్తి స్థూపం వరకు భారీ ర్యాలీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి

సుబేదారి : కేంద్రం మెడలు వంచైనా పాత పెన్షన్ విధానాన్ని సాధించుకుంటామని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్ రెడ్డి అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సెంటర్ నుంచి హన్మకొండ సుబేదారిలోని కలెక్టరేట్ ముందు ఉన్న అమరుల కీర్తి స్థూపం వరకు 2 వేల మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జేఏసీ జిల్లా అధ్యక్షుడు పరిటాల సుబ్బారావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కీర్తి స్థూపం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను పోరాడి సాధించుకున్న మాదిరిగానే సీపీఎస్‌ను రద్దుచేసే వరకు ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. సీపీఎస్ అంతమే మా పంతం అన్నారు. ఉద్యోగుల మెడపై కత్తి వేలాడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉద్యోగులు పోరుబాట పట్టారన్నారు. ఇప్పటికే వివిధసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు టీఎన్జీవోస్ యూనియన్ పెద్ద పాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యల సాధనకు యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సీపీఎస్ రద్దు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కోలా రాజేష్‌కుమార్‌గౌడ్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, జనరల్ సెక్రెటరీ రత్నవీరాచారి, రెవెన్యూ సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్, సిటీ అధ్యక్షుడు రాంకిషన్, పుల్లూరు వేణుగోపాల్, ఫసలొద్దీన్, రాంనాయక్, సోమయ్య, నర్సింగ్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంలో ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

కేటీపీపీలో రెండో రోజూ కొనసాగిన రిలే దీక్షలు



చెల్పూర్‌లోని కేటీపీపీ ఎదుట చేపట్టిన రిలే దీక్షల్లో కుర్చున్న రాష్ట్ర నాయకులు

గణపురం(జయశంకర్ జిల్లా) : కేటీపీపీలోని ఇంజనీర్ల డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు హెచ్చరించారు.గణపురం మండలం చెల్పూర్‌లోని కేటీపీపీలో తెలంగాణస్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయా అసోసియేషన్ల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లో విధుల్లోకి తీసుకోవద్దన్నారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన పదోన్నతులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, సంతోష్, నరేష్, రామకృష్ణ, చంద్రశేఖర్, సుజిత్, తిరుపతి దీక్షలో కూర్చోగా కేటీపీపీ ఇంజనీర్లు సంఘీభావం తెలిపారు.

భట్టి వ్యాఖ్యలు పెద్ద జోక్

● కాంగ్రెస్‌లో మిగిలిన నేతలను కాపాడుకునే ప్రయత్నం ● టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు

హన్మకొండ టౌన్ : టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క వ్యాఖ్యలు దశాబ్ద కాలంలోనే పెద్ద జోక్ అని టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. హన్మకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్‌ను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్‌లో మిగిలిన నేతలు గోడ దూకకుండా భట్టి విక్రమార్క ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల్లో ఐఖ్యత, సరైన నాయకత్వం లేదని, అటువంటి పార్టీలోకి ఇతర పార్టీల వారు వస్తారని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నేతలు పార్టీ మారకుండా కాపాడుకునేందుకు టీఆర్ఎస్‌లో గందరగోళంసృష్టించే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 45సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసిందని రవీందర్‌రావు విమర్శించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పొంతలేని ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. దోచుకోవడం.. దాచుకోవడం కాంగ్రెస్ నైజమని ధ్వజమెత్తారు. రికార్డులను పకడ్బంధీ చేయడానికి, భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ సర్వేను ప్రభుత్వం చేపట్టిందని రవీందర్‌రావు తెలిపారు. పార్టీ రైతు విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై కాంగ్రెస్, టీడీపీ విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో కర్షక పరిషత్‌లు, కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ కమిటీలు వేసిన విషయం మరువరాదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జన్ను జఖార్య, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, కోల జనార్ధన్, కత్తరపల్లి దామోదర్, చిర్రరాజు, లలితా యాదవ్, హరి రమాదేవి, పద్మ, రహీమున్నీస తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

చర్లలో బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు- మృతులు సూరవీడు వాసులు



ఎదిరగుట్టల మూలమలుపు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన శివ, లక్ష్మణ్‌రావు

వెంకటాపురం(నూగూరు)(జయశంకర్ జిల్లా) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండల పరిధిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటాపురం మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో మండలంలోని సూరవీడుకు చెందిన టెక్యం శివ(26),ముక్కర లక్ష్మణ్‌రావు (48) అక్కడికక్కడే మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాపురం నుంచి భద్రాచలంవైపునకు వస్తున్న ఆర్టీసీ బస్సు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని ఎదిరగుట్టల మూలమలుపు వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో చర్ల గ్రామం నుంచి వెంకటాపురం వైపునకు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వెంకటాపురం మండలం సూరవీడు గ్రామానికి చెందిన టెక్యం శివ, ముక్కర లక్ష్మణ్‌రావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. కాగా, శివకు భార్య, రెండేళ్ల కుమార్తె, లక్ష్మణ్‌రావుకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తె ఉన్నారు. దీంతో సూరవీడు గ్రామంలోని ఆయా కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర కృషి

● వచ్చే నెల 16, 17 తేదీల్లో గ్రామీణ జర్నలిస్టులకు శిక్షణ ● మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న అల్లం నారాయణ

సుబేదారి (హన్మకొండ) : మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహస్తున్నామని రాష్ట్ర మీడియా అకాడమీచైర్మన్ అల్లం నారాయణ అన్నారు. సెప్టెంబర్ 16, 17 తేదీల్లో హన్మకొండలోని నందనగార్డెన్స్‌లో గ్రామీణ జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం, హన్మకొండలోని సర్క్యూట్ గెస్ట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో అల్లం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రూ.60కోట్ల నిధులు ఉన్నాయని, ఈ నిధి రూ.100కోట్లకు చేరితే ప్రతి జర్నలిస్టుకు పెన్షన్ సౌకర్యం అందేలా కృషి చేస్తానన్నారు.

హెల్త్‌కార్డుల జారీప్రక్రియ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతుందని అల్లం నారాయణ తెలిపారు. జర్నలిస్టులందరి దీర్ఘకాలిక సమస్య అయిన ఇళ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల విషయంలో త్వరలోనే ప్రకటన వెలువడుతుందన్నారు. ఇచ్చినమాట ప్రకారం డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇచ్చామన్నారు. ఇళ్లస్థలాల విషయంలో వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అక్రిడేషన్లు లేని జర్నలిస్టులందరికి హెల్త్‌కార్డులు ఇస్తామన్నారు. పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని అన్నారు.

టీయూడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుంటిపెల్లి వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మారుతిసాగర్,ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, బీఆర్. లెనిన్, రాష్ట్ర నేతలు పిన్నా శివకుమార్, పీవీ కొండల్‌రావు, ఎస్.శంకర్‌రావు, ఎన్ఎస్.రావు, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తడక రాజనారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి దుంపల పవన్, జిల్లా కోశాధికారి వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణీత్‌తేజ్‌కు విజయవంతంగా శస్త్ర చికిత్స

బ్లూలైన్ ఆస్పత్రి వర్గాలకు రూ.80వేల చెక్కు అందజేత

రాష్ట్ర శిశు సంక్షేమ డైరెక్టర్‌కు మూడో రోజు నివేదిక

ఆస్పత్రిలోనే పర్యవేక్షిస్తున్న జిల్లా శిశు సంక్షేమాధికారి

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా) : దంతాలపల్లి మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల ఎస్సీ కాలనీ రెండో అంగన్‌వాడీ సెంటర్‌లో ఈ నెల 28వ తేదీన వేడి పాల గిన్నెలో పడి తీవ్రంగా గాయపడిన ప్రణీత్‌తేజ్‌కు బుధవారం హన్మకొండలోని బ్లూలైన్ ఆస్పత్రి వైద్యులు కొలాజన్ శస్త్ర చికిత్స చేశారు. ప్రణీత్‌తేజ్ అంగన్‌వాడీ సెంటర్‌లో ఆడుతున్న క్రమంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తీవ్రగాయాలపాలైన విషయం తెలిసిందే. బాలుడికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయి స్పందించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన ఘటనపై బాధ్యులను తొలగించేందుకు ఆదేశాలుజారీ చేస్తూ మెరుగైన వైద్యం కోసం ఎంతైనా ఖర్చును భరిస్తామని ప్రకటించడంతో మంగళవారం నుంచి ప్రణీత్‌తేజ్‌కు బ్లూలైన్ ఆస్పత్రిలో వైద్యులు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు. బుధవారం నిర్వహించిన కొలాజన్ శస్త్రచికిత్స కోసం వైద్యులు ముందస్తుగా డిపాజిట్ కోరడంతో రూ.80వేల చెక్కును అందించినట్టు మహబూబాబాద్ జిల్లా శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లేనినా, ఉమ్మడి జిల్లా ఆర్జేడీ రాములు, సీడీపీవో శిరీషలు తెలిపారు.

బాలుడి ఆరోగ్యంపై సమీక్షిస్తున్న అధికారులు

ప్రణీత్‌తేజ్ ఆరోగ్యంపై 24 గంటల పాటు సంబంధిత శిశు సంక్షేమ శాక అధికారులు ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నారు. సోమవారం నుంచి బుధవారం వరకు శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లేనినా, ఉమ్మడి జిల్లా ఆర్జేడీ రాములు, మహబూబాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ చింతల భారతిరెడ్డి, వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కమరున్నీసాబేగం, సీడీపీవో శిరీష, జిల్లా బాలల రక్షణ అధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



ఆస్పత్రిలో ప్రణీత్‌తేజ్‌తో మాట్లాడుతూన్న ఆర్జేడీ రాములు, లెనినా

వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

గంగారం: ఈ ఏడాది వ్యవసాయ పరికరాలకు అర్హులైన గిరిజన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల ఇన్‌చార్జ్ వ్యవసాయశాఖ అధికారి కిషోర్ తెలిపారు. 2017-18సంవత్సరానికి గాను నార్మల్ స్టేట్ ప్లాన్(ఎన్ఎస్పీ) పథకం క్రింద రాయితీపై వ్యవసాయ పరికరాల కొరకు సెప్టెంబర్ 25లోపు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనరల్ కేటగిరి రైతులకు 50శాతం రాయితీ, భాస్కర్-5, రోటవేటర్లు -5 తాడిపత్రులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

‘సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి’



బయ్యారంలో ఎంఈవోకు సెలవు పత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

డోర్నకల్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డోర్నకల్ తహసీల్దార్ కె. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులు, రెవెన్యూ ఉద్యోగులు, పీఆర్ ఉద్యోగులు బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీటీ గౌస్, పీఆర్టీయూ మండల అధ్యక్షులు వెంపటి సీతారాములు, సూరయ్య, వెంకన్న, కందయ్య, ప్రభుడేవిడ్ పాల్గొన్నారు.

కొత్తగూడలో..

కొత్తగూడ: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న చేపట్టిన సాముహిక సెలవు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1న సామూహికంగా సెలవు ఇవ్వాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో జయరాంనాయక్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శరత్, రమేష్, శ్రీహరి, రాజేందర్, స్వరూప, గీతా, యాకూబ్‌పాషా, భీమానాయక్ పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం : సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు సంబంధించిన వినతి పత్రాన్ని బుధవారం పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు బయ్యారం ఎంఈవో పూల్‌చంద్‌కు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని 7 ఉపాధ్యాయ సంఘాల నేతలు ఈ మేరకు ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉప్పలయ్య, లింగ్యానాయక్, రవీందర్, రవి, మోహన్, రంగన్న పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌ను నియమించాలని సీపీఎం ధర్నా



గార్లలో ఎస్బీఐ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

గార్ల: గార్లలో బ్యాంకు మేనేజర్‌ను నియమించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం గార్ల ఎస్బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. సుమారు గంట సేపు ఆ పార్టీ కార్యకర్తలు, ఖాతాదారులు నినాదాలు చేశారు. బ్యాంకు మేనేజర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్ లేక పోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కే. ఈశ్వర్ లింగం, ఎం. గిరిప్రసాద్, కే. కవిత, ఆర్. శ్రీను, హరినాయక్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

కొత్తగూడ: మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ కందిమల్ల మధుసూదన్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీతక్క సాధిరెడ్డిపల్లిలో బుధవారం మాజీ జడ్పీటీసీ మధుసూదన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, మోకాళ్ల శ్రీనివాస్, సర్పంచ్ నర్సింహ, కట్రోజు భిక్షపతి, చింత బక్కయ్య, నాజ్య, దేశ్యా, వెంకటనారాయణ, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ జడ్పీటీసీని పరామర్శిస్తున్న సీతక్క

మర్రిగూడెం ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

గార్ల: మర్రిగూడెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను మర్రిగూడెం సర్పంచ్ నందులాల్, ఎంపీటీసీ జాటోత్ జాన్సీ, గార్ల సర్పంచ్ లక్ష్మణ్ నాయక్‌లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీధర్ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, కస్నానాయక్ రమేష్‌బాబు, కుటుంబరావు, జి. కృష్ణ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

‘రైతుల సమస్యలు పరిష్కరించాలి’

కొత్తగూడ: తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొర్ర ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తగూడలో తహసీల్దారు కలకోట్ల ఉప్పలయ్యకు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లో దళారీ వ్యవస్థ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈరీల్ల రామ్‌చంద్, బొర్ర సుశీల, బోనగిరి రామ్మూర్తి, అంకేష్, కుంజ సాంబన్న, జాడీ సుక్కయ్య, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2న పెరిక సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

కురవి: జిల్లా పెరిక కుల సంఘం కార్యవర్గం ఎన్నికను సెప్టెంబర్ 2వ తేదీన తొర్రూరులోని సాయిరాం జూనియర్ కాలేజిలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడూరు రాజమల్లు, సోమిశెట్టి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాజ నాగయ్య, దుబ్బ వెంకన్న, దొంగరి శంకర్, కందిమళ్ల భరత్, కానుగంటి వీరన్న, నల్లపు వీరన్న పాల్గొన్నారు.

జాతీయ నైపుణ్య పరీక్షకు రాజోలు నవీన్



కురవి: జాతీయ నైపుణ్య పరీక్షకు కురవి మండలం రాజోలు జడ్పీఎస్ఎస్‌కు చెందిన సూరం నవీన్ ఎంపికైనట్లు హెచ్ఎం బాలాజి తెలిపారు. భౌతిక శాస్త్రం విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన నవీన్ సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన నవీన్‌ను ఉపాధ్యాయులు భాస్కర్, రంగనాథ్, రాజు, రవిందర్, శ్రీనాథ్, గోగుల శ్రీనివాస్ అభినందించారు.

‘సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికై ఉద్యమించాలి’

కురవి: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని టీ మాస్ జిల్లా నాయకుడు గునిగంటి రాజన్న అన్నారు. కురవిలో బుధవారం టీ మాస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాజన్న మాట్లాడుతూ బీసీ, మైనార్టీలకు సబ్‌ప్లాన్ చట్టం అమలుచేయాలని, ఎస్సీ, ఎస్టీలకు పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయించాలన్నారు. సమావేశంలో టీ మాస్ జిల్లా నాయకులు శెట్టి వెంకన్న, బుక్క నాగరాజు, దడిగల రవి నీరుడి సామేలు, పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా బిక్కునాయక్



గార్ల: కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ గార్ల మండల అధ్యక్షుడిగా బిక్కునాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బి. ప్రసాద్‌నాయక్‌లు బుధవారం నియామక పత్రాన్ని అందచేశారు. మండల ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా బిక్కునాయక్ నియామకంపై మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

‘పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి’

డోర్నకల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని డోర్నకల్ సీఐ రాజయ్య అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీస్‌స్టేసన్‌లో మొక్కలు నాటారు.

‘పనిచేసే ఉపాధ్యాయులకు గుర్తింపు’

కురవి: విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని కురవి ఎంఈవో పీజే వివేకానంద, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మైస శ్రీనివాసులు అన్నారు. కురవి మండలం గుండ్రాతి మడుగు పెద్దతండా హెచ్ఎం జె. నంది రాజ్ పదవీ విరమణ సన్మానసభ బుధవారం లచ్చిరాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మందుల శ్రీనివాస్, వి.రాజేశ్వర్‌రావు, ఇస్లావత్ లచ్చిరాం నాయక్, బుర్ర గోవర్ధన్, నిమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



గుండ్రాతిమడుగు పెద్దతండా హెచ్ఎం రాంరెడ్డి పదవీ విరమణలో ఆయనను సన్మానిస్తున్న టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు

గణేష్ ఉత్సవాల్లో అన్నదానం



కురవి మండలం మొగిలిచర్లలో వినాయక విగ్రహం ఎదుట అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

గార్ల: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గార్ల పుట్టకోటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ పుట్టకోట గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, ఎస్సై వంశీధర్ ప్రారంభించారు. అలాగే కొత్త పోచారంలో గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టకోట వీధి గణేష్ యూత్ కమిటీ సభ్యులు, పోచారం యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇర్సులాపురంలో..

